01ATP12F_01ATP12F.qxd 12-03-2026 PM 11:07 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 13 మార్చి 2026 పేజీలు : 04

ఉపాధిహామీ పనుల్లో రూ.1.50 కోట్ల అవకతవకలు..!

-ప్రజా వేదికలో బయటపెట్టిన సామాజిక తనిఖీ బృందం

-రూ.47.60 లక్షలు పనులపై పునర్విచారణ, సరిచేసుకునే అవకాశం

-రూ.1.48 లక్షలు రికవరీ, రూ.1.16 లక్షలు అపరాధ రుసుం వసూళ్ల ఆదేశం

-విమర్శలకు తావిస్తున్న ప్రజా వేదికలో డ్వామా అధికారుల నిర్ణయాలు

-బినామీ కూలీల పేర్లు, కొలతల్లో తేడాలతో లక్షలాది రూపాయలు స్వాహా

-పాత పనులకే బిల్లులు చేసుకున్నారని బయటపెట్టిన సామాజిక తనిఖీ బృందం

ఎన్ఆర్జీఎస్ I: ప్రజా వేదికలో మాట్లాడుతున్న డ్వామా అడిషనల్ పీడీ సుధాకర్‌రెడ్డి, వివరాలు వెల్లడిస్తున్న డీఆర్పీ

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త

ఉరవకొండ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనుల్లో 1.50 కోట్ల రూపాయలు అవకతవకలు జరిగాయని సామాజిక తనిఖీ బృందం తేల్చింది. మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 8.24 కోట్ల రూపాయల వ్యయంతో 1,394 పనులు జరుగగా గత ఏడాది డిసెంబర్ 18 నుండి మార్చి 9 వరకు సామాజిక తనిఖీ బృందం మండలంలో తనిఖీలు నిర్వహించింది. ఈ ఈక్రమంలోనే గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో 19వ విడత సామాజిక తనిఖీకు సంబంధించి ప్రజా వేదిక జరుగగా డ్వామా ఏపీడీ సుధాకర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, సెక్షన్ అసిస్టెంట్ పర్వేజ్, ఎంపీడీవో రవిప్రసాద్, మండల ఇంజనీర్ రవీంద్ర, ఏపీవో సుజాత, పూర్వ ఏపీవో విమల, సామాజిక తనిఖీ ఎస్ఆర్పీ నీలకంఠ, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మెన్ ప్యారం కేశవానంద, టీడీపీ నాయకులు నెట్టం రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనిఖీ నివేదికను పరిశీలించిన అధికారులు అవకతకలు జరిగినట్లు గుర్తించిన 1.50 కోట్ల రూపాయల్లో 47,60,658 రూపాయలు విలువైన పనులను సరిచేసుకోవడానికి, 2,76,513 రూపాయలు విలువైన పనులను పునర్విచారణకు, 1,48,394 రూపాయలు రికవరీకు, 1,16,000 రూపాయలు అపరాధ రుసుం వసూళ్లకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సామాజిక తనిఖీ బృందం దాదాపు 80 రోజులపాటు గ్రామ గ్రామనా పర్యటించి 1.50 కోట్ల రూపాయలు విలువైన పనుల్లో అవకతవకలు జరిగాయని తేల్చితే అధికారులు మాత్రం కేవలం 1,48,394 రూపాయలు మాత్రమే బాధ్యుల నుండి రికవరీకు ఆదేశించడం విమర్శలకు తావిస్తోంది. కాగా మండలంలోని షేక్షానుపల్లి, ఆమిద్యాల, లత్తవరం, మోపిడి, నెరమెట్ల, బూదగవి, రాయంపల్లి పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనుల్లో ఎక్కువగా అవకతకలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించడం విశేషంగా చెప్పాలి. ఎస్ఆర్పీ నీలకంఠ మాట్లాడుతూ చేసిన పనులకు సంబంధించి రికార్డులను అప్‌డేషన్ చేయలేదని పనుల ఫోటోలు తీసుకోలేదన్నారు. బినామీ పేర్లతో నిధులు స్వాహా చేశారని గుర్తించామని, చేసిన పనుల కొలతల్లో తేడాలు ఉన్నాయని, పాత పనులకే బిల్లులు చేసుకున్నారని వెల్లడించారు. పనుల ప్రదేశంలో పని వివరాలను తెలియజేసే బోర్డు ఎక్కడా కనిపించలేదన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో జరిగిన 20 లక్షల రూపాయలు విలువైన పనులకు సంబంధించి రికార్డు తమకు అందించలేదన్నారు. పనులకు ఈసీ చెక్ మెజర్‌మెంట్ సరిగ్గా చేయలేదని గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ బృందం డీఆర్పీలు రామచంద్ర, లక్ష్మి, ఆంజనేయులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు కొందరు మాత్రమే పాల్గొనగా ప్రజా వేదికలో ప్రజలే కనిపించకపోవడం విశేషం.

కోలాహలంగా శ్రీవారి తీర్థవాది

బృగతీర్థంలో శ్రీవారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

కదిరి, మార్చి 12 ప్రభాతవార్త

ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన కదిరి శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయం ప్రస్తుతం భక్తి పారవశంతో కలకలలాడుతుంది. బ్రహ్మోత్సవాల వార్షిక ఉత్సవాల్లో భాగంగా గురువారం భక్తుల కోలాహల మధ్య ఖాద్రి లక్ష్మినరసింహస్వామి తీర్థవాది ఉత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వసంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పుష్పాలతో అలంకరించిన మండపంలో స్వామివారికి కదిరి మల్లెలతో ప్రత్యేక పూజలు, సేవలు నిర్వహించి వసంతోత్సవాలను దర్శించేందుకు కదిరి పరిసర ప్రాంతాల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం ఆలయ ధ్వజస్తంభంపై బ్రహ్మోత్సవాల ప్రారంభంలో ఎగురవేసిన పతాకాన్ని అవరోహణ చేసే ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాల అధికారిక ముగుస్తుంది.. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మహామంగళ హారతులు సమర్పించారు. కదిరి లక్ష్మినరసింహస్వామి ఇంటి ఇలవేల్పు భక్తులు కోనేరులో అత్యంత పవిత్రంగా భావించే చక్రస్నానం నిర్వహించారు స్వామివారి సుదర్శన చక్రాన్ని ఆలయ పుష్కరిణిలో పవిత్ర స్నానం చేయించడం ఈ కార్యక్రమంలో ప్రధాన ఘట్టం. ఈ చక్రస్నానాన్ని దర్శించుకోవడం ఎంతో శుభప్రదంగా భావిస్తారన్నారు. వేలాది మంది భక్తులు కోనేరులో స్నానమాచరించి స్వామివారి కృపకు పాత్రులైనారు. ప్రత్యేకంగా కదిరి పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ పరిసరాల్లో కుంకుమ, పసుపు, గాజులు కొనుగోలు చేసి తమ ఆడబిడ్డలకు అందజేయడం ఒక సాంప్రదాయంగా కొనసాగుతుంది స్వామివారి ఆశీస్సులతో ఆడబిడ్డలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ వస్తువులను బహుమతిగా ఇస్తారు. ఇది కుటుంబాల్లో ఆనందాన్ని పంచే ఒక ఆచారంగా తరతరాలుగా కొనసాగుతోంది. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బొరుగులు, బత్తాసులు, బెండ్లు వంటి ప్రసాదాలను కొనుగోలు చేసి తమ గ్రామాలకు తీసుకెళ్తారు. ఆ ప్రసాదాలను గ్రామంలోని బంధుమిత్రులకు పంచి స్వామివారి కృప అందరికీ కలగాలని కోరుకుంటారు. ఈ సంప్రదాయం గ్రామీణ భక్తుల భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తోంది.ఆలయ పరిసరాల్లో చిన్న చిన్న వ్యాపార దుకాణాలు కూడా ఏర్పడి పూజా సామగ్రి, ప్రసాదాలు, గాజులు, పసుపు, కుంకుమ వంటి వస్తువులు విక్రయిస్తూ కనిపిస్తున్నాయి. భక్తుల రాకపోకలతో పట్టణం ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడుతోంది. భక్తి, సంప్రదాయం, వైభవం కలగలిసిన కదిరి లక్ష్మీనరసింహ స్వామి ఈ బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తాయి. స్వామివారి కృపను పొందేందుకు వచ్చిన భక్తులు హృదయపూర్వకంగా ప్రార్థనలు చేసి, ఆ దివ్య అనుభూతిని తమ హృదయాల్లో నింపుకుని ఆనందంగా తమ ఇళ్లకు తిరుగు ప్రయాణం అవుతున్నారు. ఈ విధంగా భక్తి పారవశ్యంతో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు కదిరి పుణ్యక్షేత్ర మహిమను మరింతగా చాటుతున్నాయి. గురువారం బ్రహ్మోత్సవ కార్యక్రమాల ముగింపు సందర్భంగా మధ్యాహ్నం రెండు గంటల తర్వాత స్వామివారి ఆలయాన్ని మూసివేశారు.

రంగులు చల్లుకుంటున్న భక్తులు, సిబ్బంది

హెచ్ఎల్‌సి అంచనాలు త్వరగా సిద్ధం చేయండి

అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో

తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటికీ త్వరగా అంచనాలు రూపొందించి నివేదించాలని హెచ్.ఎల్.సి ఇంజనీర్లను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం ఇంజనీర్లతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎగువ ప్రధాన కాలువ చాలా చోట్ల బలహీనంగా ఉన్నందున అత్యవసర మరమ్మతులు చేయాల్సి ఉందన్నారు. లేదంటే కాలువ గట్టు తెగిపోవడం లేదా పైపింగ్ పడడం వల్ల పంట కాలంలో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. పరిస్థితిని ముందే గుర్తించి మరమ్మతు పనులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎగువ ప్రధాన కాలువ పరిధిలో 2006లో కాలువ ఆధునీకరణ చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. వివిధ కారణాల వల్ల అప్పట్లో కొన్ని పనులు మధ్యలోనే ఆగిపోయాయని తెలిపారు. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో ట్రక్చర్స్, లైనింగ్ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. గడచిన 20 ఏళ్లలో అంచనా వ్యయం పెరిగిన నేపథ్యంలో సవరణ అంచనాలను త్వరగా రూపొందించి పంపాలని సూచించారు. అలాగే గత ఏడాది చేపట్టిన రూ.32 కోట్ల విలువైన మరమ్మతు పనులలో మిగిలిపోయిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రాబోయే నీటి సంవత్సరంలో నీటి సమస్య తలెత్తకుండా ఇప్పుడే జాగ్రత్త పడాలన్నారు. అలాగే బొమ్మనహాల్ మండల పరిధిలోని శ్రీధరఘట్ట చెరువుకు హెచ్.ఎల్.సి నీటి సరఫరా విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ప్రధాన కాలువ పరిధిలో ఎక్కడ నుండి నీటి సరఫరా చేయటానికి వీలవుతుందో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఇదివరకే సూచించానన్నారు. కాలువ పరిధిలో ఎక్కడ ఓ అండ్ ఎం పనులున్న గుర్తించి ఇప్పుడే పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.

హెచ్ఎల్‌సి అధికారులతో మాట్లాడుతున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సవరణ అంచనాలు సిద్ధం చేస్తున్నట్లు ఎస్ ఈ సుధాకర్ రావు, వారి సిబ్బంది వివరించారు. కాలువ 105 కిలోమీటర్ నుండి 172 వ కిలోమీటర్ మధ్య 13 పనులకు సుమారు రూ.78 కోట్ల అంచనాలు సిద్ధం చేయటం జరిగిందని, వెంటనే చీఫ్ ఇంజనీర్ కు నివేదిస్తామని పేర్కొన్నారు. అలాగే శ్రీధర్ ఘట్ట చెరువుకు 4,5,6ఏ డిస్ట్రిబ్యూటర్ల నుండి నీరు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. గత ఏడాది చేపట్టిన కనేకల్లు అవుట్ ఫాల్, మీనహళ్లి, నాగలాపురం డిఎల్ఆర్బి పనులు చురుగ్గా సాగుతున్నాయని త్వరగా పూర్తి చేస్తామని వివరించారు. కాలువ లైనింగ్ పనులు కూడా పూర్తి కావస్తున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ఈఈ పార్థసారథి, డీలు రమేష్, దివాకర్, ఏఈలు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలను తగ్గించాలి

- యుద్ధ రాజకీయాల భారం భారత ప్రజలపై మోపడం అన్యాయం

- సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో

యుద్ధ రాజకీయాల భారం భారత ప్రజలపై మోపడం అన్యాయం అని అధ్యక్షులు ఐఎఫ్‌టియు నగర అధ్యక్షులు దావీదు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన బి.సురేష్‌లు పేర్కొన్నారు. అనంతపురం నగరంలో గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో టవర్ క్లాక్ దగ్గర కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడం, ప్రజలకు గ్యాస్‌ను సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న యుద్ధ ఉద్రిక్తతల ప్రభావం ఇప్పటికే భారత ప్రజల జీవనంపై తీవ్రంగా పడుతోందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ యుద్ధ రాజకీయాల భారం చివరికి భారత దేశంలోని సామాన్య ప్రజలపై పడటం అత్యంత అన్యాయం అన్నారు. యుద్ధ పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు పెరుగుతూ ఉండటంతో దేశంలో గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలు రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. అక్కడ యుద్ధం జరుగుతుంటే, దాని ఆర్థిక భారాన్ని మాత్రం భారత ప్రజలపై మోపడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ల ధరలు అమాంతం పెరుగుతున్నాయన్నారు. ఫలితంగా ఇప్పటికే ద్రవ్యోల్బణంతో నలిగిపోతున్న సామాన్య ప్రజల జీవనం మరింత కష్టాల్లో పడుతోందన్నారు. ఈ పరిస్థితిని అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సామ్రాజ్యవాద శక్తుల ఆధిపత్య పోరాటాల వల్ల జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ ప్రజలకు మేలు చేయవన్నారు. ఈ యుద్ధాలు చివరికి సాధారణ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాయన్నారు. అందువల్ల ప్రపంచ శాంతిని కాపాడటానికి, యుద్ధ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రపంచ ప్రజలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. భారత ప్రభుత్వాన్ని వెంటనే ఇంధన ధరలను నియంత్రించే చర్యలు తీసుకోవాలని, గ్యాస్ సిలిండర్ల సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని, సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు కమిటీ సభ్యులు సాంబ, ఈశ్వరయ్య లక్ష్మినారాయణ నరసప్ప, దాదుబీ, లక్ష్మిదేవి, పిడిఎస్‌యు జిల్లా కమిటీ సభ్యులు వినోద్, లిమిటేషన్ పార్టీ నాయకులు బీమా బాలు తదితరులు పాల్గొన్నారు.

ఆ ముగ్గురి బారి నుండి రక్షించండి..!

- ఆత్మహత్యాయత్నానికి వేధింపులే కారణం

- ఎస్పీకి నూర్ మహమ్మద్ ఫ్యామిలీ ఫిర్యాదు

మూడో పట్టణ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ కు ఫిర్యాదు చేస్తున్న నూర్ కుటుంబ సభ్యులు

అనంతపురం క్రైమ్ మార్చి 12, ప్రభాతవార్త

ఆ ముగ్గురి నాయకుల వల్లే మా కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆజాద్ నగర్ కు చెందిన టీడీపీ మైనార్టీ నాయకుడు నూర్ మహమ్మద్ కుటుంబ సభ్యులు గురువారం జిల్లా ఎస్పీ జగదీష్ కు ఫిర్యాదు చేశారు. ఈ నెల 9న పవిత్ర మాసమైన రంజాన్ పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విందుకోసం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు ఆహ్వానించామన్నారు. అయితే తమకు తెలియకుండా ఎమ్మెల్యేకి ఎందుకు ఆహ్వానించావని ఆ ప్రాంతానికి చెందిన కార్పొరేటర్ రాయల్ మధు కొండకమర్ల ఇస్మాయిల్ ఆజాద్, మహబూబ్ ఖాన్ లు నూర్ మహమ్మద్ కు వేధింపులకు గురిచేశారని బాధితులు ఆరోపించారు. అంతటితో వదలకుండా ఇంటివద్దకు వచ్చి పిడి గుద్దులు గుద్ది హింసకు పాల్పడ్డారని ఆరోపించారు. పలుమార్లు నీ అంతు చూస్తామని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాళ్లు పట్టుకోమని బలవంతం పెట్టడమే కాకుండా ఈ తతంగాన్ని వీడియోలు తీసి ప్రచారం చేయడంపై జీవితంపై విరక్తి చెందిన నూర్ మహమ్మద్ దోమల రక్షణకు వాడే ఆలౌట్ లిక్విడ్ సేవించాడన్నారు. తన బాధను వెళ్లగకుతూ సెల్ఫీ వీడియోలో తనకు జరిగిన అన్యాయం, అవమానాన్ని తెలియజేస్తూ ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారన్నారు అపస్మారక స్థితిలో పడి ఉన్న బాధితున్ని కనుగొన్న తాము వెంటనే వైద్య సేవల కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఆసుపత్రికి వచ్చి బాధితుడైన నూర్ మహమ్మద్ కు పరామర్శించారన్నారు. ఆ ముగ్గురు మా కుటుంబానికి హాని తలపెడుతున్నారని, మాకు ఆత్మహత్యే శరణ్యమని వేడుకున్నారు.

మైనారిటీలపై పెట్రేగి పోతున్న దాడులు :

షకీల్ షఫీ ఇటీవల కాలంలో మైనారిటీ వర్గాలపై దాడులు పెట్రోలిపోతున్నాయని యూజేయేసి నాయకులు షకీల్ షఫీ జేయేసి నాయకులు దాదా గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కోసం మైనారిటీలు ఎంతో సహకరించామన్నారు. ఆయన గెలుపు కోసం కష్ట పడిన ఎమ్మెల్యే, అతని అనుచరులు దాడులకు తెగబడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని, ఇఫ్తార్ విందును రాజకీయం చేయడం బాధాకరం అన్నారు. ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే వస్తే బాయ్ కాట్ చేస్తామని స్పష్టం చేసారు. ఇఫ్తార్ విందు అనేది ఒక పవిత్ర పుణ్య కార్యమన్నారు. దీన్ని అపవిత్రం చేయడం దారుణమన్నారు. ఇఫ్తార్ విందుకోసం ఎవరి అనుమతులు అవసరం లేదని, ఇది ఎవరి జాగీరు కాదన్నారు. రాబోయే రోజుల్లో ముస్లింలు తగిన గుణపాఠం నేర్పుతారని హితవు పలికారు.

మీడియాతో మాట్లాడుతున్న యూజేఏసీ నాయకుడు షకీల్ షఫీ, దాదా గాంధీ తదితరులు

బాలుడి హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష

- ఈ మేరకు జిల్లా కోర్టు సంచల తీర్పు వెలువరింపు

అనంతపురం క్రైమ్, మార్చి 12, ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ఒక బాలుడు హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్షను, ముగ్గురికి జరిమానా విధిస్తూ గురువారం జిల్లా కోర్టు సంచల తీర్పు ఇచ్చింది. ఈ సంఘటనలో సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు. జిల్లా కోర్టు తీర్పు వివరాలు ఇలా ఉన్నాయి.అనంతపురం జిల్లా శెట్టూరు పోలీసు స్టేషన్ సి ఆర్ నెంబర్ 70/2022 యు/ఎస్ 302 ఆర్/డబ్ల్యూ 34 బిపీసీ ప్రకారం యావజ్జీవ కఠిన కారాగార శిక్ష పడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. 1,గొల్ల చిత్తప్ప, తిప్పనపల్లి గ్రామం, శెట్టూరు మండలం 2) గొల్ల ఈరన్న, తిప్పనపల్లి గ్రామం, శెట్టూరు మండలం 3) మురుకుందప్ప, తిప్పనపల్లి గ్రామం, శెట్టూరు మండలం.

కేసు పూర్వాపరాల్లోకి వెళితే..

సెట్టూరు మండలం తిప్పనపల్లికి చెందిన సన్న ఈరన్న, చిత్తప్పలు స్వయాన అన్నదమ్ములు. వీరికి భూ తగాదాలు ఉన్నాయి. ఈక్రమంలో 06.04.2022 న మధ్యాహ్నం సుమారు 02.30 గంటల సమయంలో సన్న ఈరన్న కుమారుడు విష్ణువర్ధన్ (11 సంవత్సరాలు) తన చిన్నాన్న గొల్ల చిత్తప్ప తోటలోకి నీళ్లు తాగడానికి వెళ్లాడు. అక్కడ ఒక మామిడిపండు మరియు వేరుశనగ కాయలు తీసుకున్న విషయంపై చిత్తప్ప బాలుడిని ఎందుకు తోటలోకి వచ్చావని ప్రశ్నించాడు. దీనికి బాలుడు"ఈ తోటలో నాకు కూడా హక్కు ఉంది" అని చెప్పడంతో కోపోద్రిక్తుడైన చిత్తప్ప, బాలుడి తాత గొల్ల ఈరన్న మరియు మామ మురుకుందప్ప ముగ్గురు కలిసి బాలుడిపై దాడి చేసి అక్కడే ఉన్న తాడుతో మెడకు బిగించి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని టార్పాలిన్ పట్టలో చుట్టి గడ్డివామములో దాచిపెట్టి అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ ఘటనపై బాలుడి తండ్రి సన్న ఈరన్న శెట్టూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై యువరాజు కేసు నమోదు చేశారు. ఈ కేసును కళ్యాణదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసులు దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా కోర్టు మానిటరింగ్ సిస్టం ద్వారా కేసును సమర్థవంతంగా పర్యవేక్షించారు. ఈ క్రమంలో కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ విజయభాస్కర్ గౌడ్ , కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ సిఐ నీలకంఠేశ్వర్ గారి పర్యవేక్షణలో కేసు విచారణ జరిగింది. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వనమాల సుబ్బలక్ష్మి కేసును వాదించారు. విచారణ అనంతరం జిల్లా జడ్జి ఈ. భీమారావు ఈ రోజు తుది తీర్పు వెల్లడించారు.ఈ కేసులో ముగ్గురికి జీవిత ఖైదు కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు మొదటి ముద్దాయికి రూ.25,000/ రెండవ ముద్దాయికి రూ.50,000/ మూడవ ముద్దాయికి రూ.10,000/ జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు నెలల శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో సాక్షులను కోర్టులో సకాలంలో హాజరు పరచడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు మానిటరింగ్ సిస్టం జిల్లా లైజన్ ఆఫీసర్ ఏఎస్ఐ వై. మారెన్న, జిల్లా కోర్టు ఏఎస్ఐ ఎస్. మల్లి రెడ్డి ,కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు కృష్ణమోహన్, రామమోహన్, కుళ్లాయి స్వామి లను జిల్లా ఎస్పీ జగదీష్, కళ్యాణదుర్గం డీఎస్పీ అభినందించారు.

శిక్ష పడిన ముద్దాయిలతో పోలీసు అధికారులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులుగా ఆలూరు రామిరెడ్డి ఎన్నిక

- గతంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వైస్ చైర్మన్‌గా అనుభవం

అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్‌గా అనంతపురానికి చెందిన ఆలూరు రామిరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఓట్ల లెక్కింపులో నిర్ణయించిన 1409 ఓట్లు కోటాను సాధించడం ద్వారా బార్ కౌన్సిల్ సభ్యునిగా అధికారికంగా ప్రకటించారు. రామ్ రెడ్డితో పాటు మరో ఇద్దరిని బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనట్లు ఆదివారం ప్రకటించారు. ఓట్ల లెక్కింపు ఇంకా కొన్ని రోజులు సాగుతుంది. ఆలూరు రామిరెడ్డి విషయానికొస్తే ఇది వరుసగా నాలుగోసారి బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక కావడం విశేషం. ఈ ఘనత అనంతపురం బార్ అసోసియేషన్‌కు గర్వకారణంగా నిలిచింది. న్యాయవాదుల సేవలో ఆయన చూపిస్తున్న నిబద్ధత, అనుభవం, నాయకత్వానికి ఇది నిదర్శనంగా భావిస్తున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌కు వైస్ ఛైర్మన్‌గా సేవలందించిన ఆలూరు రామిరెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్టీ వైస్ ఛైర్మన్‌గా కూడా ఎన్నికై కీలక బాధ్యతలు నిర్వహించడం విశేషం. ఈ విజయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదుల విశ్వాసం, మద్దతు, ఆశీర్వాదాల ఫలితంగా భావిస్తున్నానని ఆలూరు రామిరెడ్డి తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మద్దతు తెలిపిన ప్రతి న్యాయవాదికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. బార్ కౌన్సిల్ సభ్యునిగా న్యాయవాదుల సంక్షేమం, వృత్తి గౌరవం, యువ న్యాయవాదుల అభివృద్ధి మరియు న్యాయ వ్యవస్థ బలోపేతానికి తాను నిబద్ధతతో కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తన విజయానికి సహకరించిన సీనియర్ న్యాయవాదులు, సహచర న్యాయవాదులు, మిత్రులు, మద్దతుదారులు, రాష్ట్రంలోని న్యాయవాదులందరికీ ఆలూరు రామిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఆలూరు రామిరెడ్డి

బెళుగుప్ప ఉన్నత పాఠశాలలో భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ

బెళుగుప్ప, మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తగతి విద్యార్థుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో సరస్వతి పూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజ తర్వాత విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు సందేశాన్ని అందజేశారు. ప్రధానోపాధ్యాయులు యం.వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షలు బాగా రాసి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. జీవితంలో విజయవంతంగా రాణించాలంటే విద్యార్థులందరూ సహనం, త్యాగం, ధైర్యం, కృషి, పట్టుదల కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి జీవితంలో రాణించాలని విద్యార్థులను ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు స్వర్ణలత, శ్రీనివాసులు, నాగరాజు, సంజీవ్ కుమార్, రామ్మూర్తి, వెంకట్‌నారాయణ, గోవిందరెడ్డి ఉమా ప్రసన్న, సుచరిత, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నచేనుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు 3లక్షలు నష్టం

పొలాన్ని పరిశీలిస్తున్న మండల కన్వీనర్

బ్రహ్మసముద్రం మార్చి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని చెలిమీపల్లి గ్రామము నందు బోయ ఎర్రిస్వామి మొక్కజొన్నచేనుకు గుర్తు తే లియని వ్యక్తులు నిప్పుపెట్టడం తో కోతకు వచ్చిన 5ఎకరాల మొక్కజొన్న పొలం కాలి భూడిద ఐయ్యింది. అందులోపంట కు వేసిన డ్రిప్ పైపులు వైరు కాలిపోవడం తో రైతు ఎర్రిస్వామికి 3లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. విష్యయ తెలుసుకొన్న వెంటనే మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు కాలిపోయిన పొలాన్ని పరిసీలించడ న్మ్ జరిగింది ప్రభుత్వం స్పందించి రైతుకు ఆర్థిక సాయం అందించాలని భాది తుడు కన్వీనర్ శ్రీరాములుతో మోరపెట్టుకున్నాడు

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

ప్రిన్సిపాల్ కె షబానా బేగం

గుమ్మఘట్ట మార్చి 12 ప్రభాతవార్త

ఈనెల 12 నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు కేజీబీవీ ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ షబాన బేగం ప్రకటన లో తెలిపారు మండలంలోని గుమ్మఘట్ట (బిటిపి) కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2026 27 విద్యా సంవత్సరం గాను ఆరవ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము (బైపిసి) గాను ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు

జాతీయ ఉపకార వేతనానికి కొండూరు విద్యార్థి ఎంపిక

లేపాక్షి ,మార్చి12 ప్రభాతవార్త

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మండల పరిధిలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి తనుష్ కుమార్ నేషనల్ మెయిన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు శేషగిరి తెలిపారు. ఉపాధ్యాయులు జితేంద్ర నాథ్, ఆనంద్ రెడ్డిలు విద్యార్థికి చక్కటి శిక్షణ ఇచ్చి పరీక్షలకు సిద్ధం చేశారు. నేషనల్ ఉపకార వేత్తనానికి ఎంపికైన తనుష్‌కుమార్‌ను పాఠశాలలో ఉపాధ్యాయుల ,విద్యార్థులు అభినందించారు. ఈ విద్యార్థికి ప్రతిఏటా 12 వేల రూపాయలు స్కాలర్షిప్ అందుతుంది.

ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

రాయదుర్గం మార్చి 12 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ముస్లిం పెద్దలు

శుక్రవారం పట్టణంలోని షాదీ మహల్ నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నారు. కావున ఈ కార్యక్రమంలో నియోజక వర్గ మైనార్టీ నాయకులు, మైనార్టీ సోదరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పట్టణ ముస్లిం నాయకులు జిలాన్ భాష కడ్డీపూడి మహబూబ్‌బాషా డాక్టర్‌షబ్బీర్ ఉస్మాన్ సాబ్ షమీవుల తదితరులు కోరారు శుక్రవారం సాయంకాలం ముస్లిం సోదరుల నమాజ్ అనంతరం ఆరు గంటలకు ఉన్న అజీజియా షాదీమహల్ పాల్గొనాలని వారు కోరారు.

కొండూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

లేపాక్షి, మార్చి 12 ప్రభాత వార్త :

రాగి పంట సాగును వివరిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కొండూరు గ్రామంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా రాగి, వేరుశనగ, పంటల పెంపకంపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను ఉపయోగించాలన్నారు. నానో యూరియాతో నేల కాలుష్యం తగ్గి, నేల సారవంతమవుతుందన్నారు. అదేవిధంగా యూరియాకు ప్రత్యా మ్నాయంగా పశువుల ఎరువు, జీవన ఎరువులు ,పచ్చి రొట్టె ఎరువులను వినియోగించారని వాటి పై అవగాహన కల్పించారు. రవి సీజన్ రైతులు సాగుచేసిన పంటలను రైతుసేవాకేంద్రాలలో పంటనమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఏపీ మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం క్వింటాలకు ఎనిమిది వేల రూపాయలతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కంది రైతులు రైతు సేవా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ దినోత్సవం

బెలుగుప్ప, మార్చి 12 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సమీపంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్ఆర్‌సిపి జెండాను రాష్ట్ర బిసి చైర్మన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి ఏర్పడి 16సంవత్సరాలు అయిందని, జగన్‌మోహన్‌రెడ్డి 15 సంవత్సరాలలో అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు చేదోడుగా ఉన్నాడని, ఆయన ఏర్పాటు చేసిన నవరత్నాలు అందరికీ అందజేశాడని, ఈ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అమలు చేయక కాలయాపన చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగప్ప, సర్పంచురామిరెడ్డి,తిప్పేస్వామినాయక్,పాతన్న, అంగడిఎర్రిస్వామి, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శీనానాయక్, సుంక్లానాయక్, తిప్పేస్వామినాయక్, ప్రసాద్, వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

కేక్ కట్ చేస్తున్న ఇన్చార్జ్ దీపికా వేణురెడ్డి

హిందూపురం మార్చి 11 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆపార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికావేణురెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వేడుకలు జరిగాయి. పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పార్టీ జెండా ఎగరవేసి కేక్ కట్ చేశారు. తదుపరి స్థానిక ప్రైవేట్ బస్ స్టాండ్ ఆవరణలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ లు జబివుల్లా, బలరామిరెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ విపక్ష నాయకులు అసిఫ్, రాష్ట్ర కురుబ విభాగం అధ్యక్షులు శివకుమార్, మండలాల కన్వీనర్లు రాము, రామకృష్ణా రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ పంటపై గ్రామసభ సామాజిక తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి జెయన్‌వి గోపాల్

బ్రహ్మ సముద్రం మార్చ్ 12 ప్రభాతవార్త

గ్రామ సభ దృశ్యం

బ్రహ్మ సముద్రం మండలం కన్నేపల్లి గ్రామం నందు రబీ 2025 26 ఈ పంటకు సంబంధించి సామాజిక తనిఖీ నిమిత్తం గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ రబీ సీజన్లో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదేశాలను అనుసరించి పంటలు పండించిన బీడు భూములు యొక్క రైతుల వివరాలు నమోదు చేయడం జరిగింది.పంట నమోదు చేసుకున్న రైతుల జాబితాను రైతు సేవ కేంద్రాలలో ఈనెల 9 నుంచి 14వ తేదీ వరకు ప్రదర్శించడం జరుగుతుంది. ఈ వివరాల యందు ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 14వ తేదీ లోపల వ్రాత పూర్వకంగా రైతు సేవా కేంద్ర సిబ్బందికి తెలిపినట్లైతే సరిచేయడం జరుగుతుంది. మద్దతు ధరకు పంట ఉత్పత్తులు కొనుగోలు చేయాలన్న, పంట రుణాలు కావాలన్నా ,పంటల బీమా మరియు పంట నష్ట పరిహారం పొందాలన్నా ఈ పంటలో తప్పనిసరిగా నమోదయి ఉండాలి. కాబట్టి రైతులందరూ జాగ్రత్తగా మీ వివరాలను సరిచూసుకొని అభ్యంతరాలు ఉంటే ఈ నెల 14వ తేదీ లోపల రాతపూర్వకంగా తెలియజేస్తే వాటిని సరిచేసి 16వ తేదీకి జాబితాను తయారు చేస్తారు, తుది జాబితా ప్రదర్శన తర్వాత ఎటువంటి మార్పులు మరియు చేర్పులు చేయడానికి వీలుపడదని సూచించడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నంద కిరణ్ మరియు గ్రామ సచివాలయం సిబ్బంది , గ్రామ రైతులు, పాల్గొన్నారు.

వైసీపీ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి

- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవలో కన్వీనర్ ఎమ్మెస్ హనుమంతరాయుడు వ్యాఖ్య

శెట్టూరు, మార్చి 12 ప్రభాతవార్త

వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో కేక్‌ను కత్తిరిస్తున్న దృశ్యం

వైసీపీ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఆ పార్టీ కన్వీనర్ ఎమ్మెస్ హనుమంతరాయుడు అన్నారు. మండల కేంద్రంలో ఉన్న స్థానిక వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహ వద్ద వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కన్వీనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా వైయస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ శ్రేణులలతో కలసి కేక్ ను కత్తిరించి పార్టీ శ్రేణులకు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాబోయే ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని అందరూ కలిసికట్టుగా పనిచేసే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాలనే లక్ష్యంతో పనిచేయాలని మండల పార్టీ కన్వీనర్ ఎమ్మెస్ రాయుడు తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులు, కార్యకర్తలు,అభిమానులకు అభినందనలు తెలియజేశారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకొని కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలా రంగయ్యను ఎమ్మెల్యేగా చేసుకోవడమే లక్ష్యంగా మన అందరం పనిచేయాలని కోరారు. మన మండలంలో అన్నివర్గాల ప్రజలకు మంచిస్థానాన్ని కల్పించిన సమన్వయకర్త డాక్టర్ రంగయ్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, బోయ తిప్పే స్వామి, టైలర్ వన్నూరు స్వామి, చటాకుల రామాంజనేయులు, సర్పంచ్ గంగాధర, శ్యాంసుందర్ చౌదరి, సంధ్యారాణి, శ్రీనివాసులు బోయ వీరాంజనేయులు, నవీన్ కుమార్, కిష్టప్ప, రమేషు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కళ్యాణదుర్గం, మార్చి 12 ప్రభాతవార్త



వైసిపి ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న నేతలు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కళ్యాణ దుర్గం నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో జరిగి న ఈ కార్యక్రమా నికి పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు హాజర య్యారు.పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తలారి రంగయ్య, మాదినేని ఉమామహేశ్వర నాయుడు కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా సమన్వయకర్త తలారి రంగయ్య, మాదినేని ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలు, సంక్షేమ పాలనను కొనసాగిస్తూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయక త్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని సంపాదించింద న్నారు. పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని, పార్టీ ఆశయాలను గ్రామస్థాయిలో మరింత బలంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

వైసిపి కౌన్సిలర్లకు ఘన సత్కారం

17న కౌన్సిల్ పదవి కాలం ముగింపు

కౌన్సిలర్లను సత్కరిస్తున్న దీపికా వేణు రెడ్డి

హిందూపురం మార్చి 11 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ లోని కౌన్సిలర్లు 5 సంవత్సరాలు కౌన్సిలర్లుగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, ప్రలోభాలకు గురి కాకుండా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి పనిచేసి, ప్రజలకుఅండగా ఉంటూ దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో వైఎస్‌ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డి శాలువాలతో సత్కరించి కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధుమతి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు బలరాం రెడ్డి, జబీవుల్లా, 2వ వార్డు కౌన్సిలర్ రామచంద్ర, 3వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ మహేష్ గౌడ్, 10 వ వార్డు కౌన్సిలర్ పార్వతీ నాగరాజు, 21 వ వార్డు కౌన్సిలర్ మారుతి రెడ్డి, 24వ వార్డు కౌన్సిలర్ నాగేంద్ర బాబు, 28వ వార్డు కౌన్సిలర్ మల్లికార్జున, 29వ వార్డు కౌన్సిలర్ రోషన్ అలీ, 30వ వార్డు కౌన్సిలర్ ఆసిఫ్, 33వ వార్డు కౌన్సిలర్ శివ, 35 వ వార్డు కౌన్సిలర్ జయప్ప, 38వ వార్డు కౌన్సిలర్ రాధమ్మ నరసరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి చంద్ర, రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ కట్ల భాష, అనుబంధ విభాగాల నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కనేకల్‌లో వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

కనేకల్ మార్చి 12 ప్రభాతవార్త

పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం సమీపంలో కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు వైఎస్సార్ ఆశయాలను గుర్తు చేసుకుంటూ, ప్రజా సంక్షేమం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు.అంతేకాకుండా నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా జరుపుకున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు స్వాధీనం

డి.హిరేహాళ్ మార్చి 12 ప్రభాతవార్త

ఇసుక ట్రాక్టర్ల ను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

కర్ణాటక కు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని ఒక ట్రాక్టర్ పై కేసు నమోదు చేసి, మరో ట్రాక్టర్ ను రాయదుర్గం ఎం.వి.ఐ విశ్వనాథ్ రెడ్డి కి అప్పగించినట్లు ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి డి.హిరేహాళ్ మండల పరిధిలోని ఓబులాపురం గ్రామ శివారులో అక్రమ ఇసుక తరలింపు ట్రాక్టర్లను అందిన సమాచారం మేరకు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ చెప్పారు. మండల పరిధిలోని హిర్దెహాళ్ గ్రామానికి చెందిన మల్లికార్జున అనే వ్యక్తి ట్రాక్టర్ కర్ణాటక బళ్ళారి కి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలోని హెచ్ ఎస్ తండాకు చెందిన మరో ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని విచారించగా ఆ ట్రాక్టర్ కు సంబంధించి ఎలాంటి రికార్డులు లేకపోవడంతో రాయదుర్గం ఎం వి ఐ కు స్వాధీన పరచడం జరిగిందని ఎస్ ఐ చెప్పారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల సమాచారం అందడంతో తమ సిబ్బందితో కలిసి గ్రామ శివారులో కాపుకాసి పట్టుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

తాడిమర్రి మార్చి 12 (ప్రభాతవార్త)

ఆత్మహత్య చేసుకున్న రైతు ఓబులేసు (ఫైల్ ఫోటో)

మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన యువ రైతు సి. ఓబులేసు(33) గురువారం అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు ఓబులేసుకు గ్రామంలో మూడు ఎకరాల పొలం ఉందని ఆ పొలంలో పంటల సాగు కోసం సుమారు పది లక్షల రూపాయలు అప్పులు చేశారని గత కొన్నేళ్లుగా పంటలుపండక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లుతెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడు. కష్టపడి పనిచేసే కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం కోలుకోలేని పరిస్థితిలోకి వెళ్ళింది. ఇకపై ఆ కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలని కుటుంబ సభ్యులు గ్రామస్తులు వేడుకుంటున్నారు.

ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

గుడిబండ మార్చి 12 ప్రభాతవార్త

వైకాపా ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైకాపా మండల అధ్యక్షుడు డిఎల్ యంజారేగౌడ్, జిబి శివకుమార్, స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో 15 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, అలాగే గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైకాపా మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర,గిరిధర్, యువరాజ్, రామచంద్ర, మంజునాథ్, చేతన్, మనోహర్, అనంతరాజు, పాండు, రంగనాథ్, కెంచప్ప, రమేష్, కృష్ణప్ప, కృష్ణమూర్తి, రంగధామప్ప, నాగేంద్ర, కరేగౌడ్, శివకుమార్, బోరన్న,తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమం

- నియోజకవర్గంలోని 47,680 రైతుల ఖాతాల్లోకి రూ.28.32 కోట్లు - వివరాలు వెల్లడించిన ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త

వివరాలు వెల్లడిస్తున్న ఏడీఏ ఎస్.సత్యనారాయణ

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమం ఈనెల 13వ తేదీన శుక్రవారం మధ్యాన్నం 2 గంటల నుండి ఉరవకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభమవుతుందని ఉరవకొండ వ్యవసాయ సహాయసంచాలకులు ఎస్.సత్య నారాయణ తెలిపారు. గురువారం ఆయన మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు తో కలిసి విలేఖరులకు వివరాలు వెల్లడించారు. ప్రధానమంత్రి నరే ంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల ఖాతాల్లోకి నగదు జమచేసే కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారం ప్రదర్శించబడుతుందన్నారు. అన్నదాత సుఖీభవ కింద 3వ విడత, పీఎం కిసాన్ కింద 22వ విడత సాయం 6,000 రూపాయలు వ్యవసాయశాఖ ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని 47,680 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోని 28.32 కోట్ల రూపాయలు జమ కానున్నాయన్నారు. ఇందులో ఉరవకొండ మండలంలోని 8,818 మంది రైతులకు 5.25 కోట్లు, వజ్రకరూరు మండలంలోని 10,789 మంది రైతులకు 6.44 కోట్లు, విడపనకల్లు మండలంలోని 10,568 మంది రైతులకు 6.23 కోట్లు, కూడేరు మండలంలోని 9,454 మంది రైతులకు 5.54 కోట్లు, బెలుగుప్ప మండలంలోని 8,051 మంది రైతులకు 4.86 కోట్ల రూపాయలు బ్యాంకు ఖాతాల్లోకి జమ కానున్నాయన్నారు. రైతులు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా చదువులు అందిస్తాం

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

ఎంపీడీవో కార్యాలయ సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ

కంబదూరు, మార్చి 12, ప్రభాత వార్త

ఉపాధ్యాయులతో విద్యార్థుల దృశ్యం

కంబదూరు మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్న మండల ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో గురువారం సరస్వతి పూజను ఘనంగా నిర్వహించారు.సంవత్సర పరీక్షలు ఉండటంతో విద్యార్థులు ,ఉపాధ్యాయులు కలసి సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యాబ్యాసం అందించాలనే దృఢ సంకల్పం తో మోడల్ ప్రైమరీ పాఠశాలలను తీసుకొచ్చారన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయునితో పాటు ప్రధానోపాధ్యాయుడిని ఐదుగురు ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి ఎంతోమంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు తల్లికి వందనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. వీటితో పాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం క్రింద ప్రతి ఒక్క విద్యార్థికి పోషక విలువలతో కూడిన భోజన సదుపాయం కల్పించిందని విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. పిల్లలకు రెండు జతల యూనిఫాం, బూట్లు, ఉచిత పుస్తకాలు, బ్యాగు, బెల్టు ను ప్రభుత్వం అందిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి పైన ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచి, విద్యార్థులకు ప్రగతి కార్డులను అందించడం జరుగుతుందనీ చెప్పారు.2025 26విద్యా సంవత్సరంలో అంబేద్కర్, జ్యోతిరాం పూలె మరియు ఏపీ ఆర్ ఎస్ రెసిడెన్షియల్ పాఠశాలకు అత్యధిక మార్కులు సాధించి పదుల సంఖ్యలో సీట్లు సాధించిన ఘనత ఈ పాఠశాలకు దక్కిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాకు బాసటగా నిలిచి విద్యార్థులను అత్యధికముగా చేర్పించి పాఠశాల పురోభివృద్ధికి సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సిద్దేశ్వర్ , ఉపాధ్యాయులు అనిల్, సరస్వతి, లక్ష్మి, లక్ష్మిదేవిలు పాల్గొన్నారు.

రైల్వే లో రాజభాష త్రైమాసిక సమావేశం... చంద్రశేఖర్ గుప్తా, సుధాకర్

రాజభాష అమలు కమిటీ యొక్క త్రైమాసిక సమావేశంలో డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడిఆర్ఎం సుధాకర్

గుంతకల్ రైల్వే మార్చి 12: ప్రభాత వార్త

గుంతకల్ రైల్వే డివిజన్‌లో మండల రాజభాష అమలు కమిటీ యొక్క త్రైమాసిక సమావేశంకు ముఖ్యఅతిథిలుగా గుంతకల్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్త మరియు ఏడిఆర్ఎం సుధాకర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాజభాష కమిటీ యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో హిందీని మరియు ప్రాంతీయ భాషలను సమర్థవంతంగా ఉపయోగించడం అధికారిక భాష అనేది ఒక రాష్ట్రం లేదా దేశం యొక్క ప్రకటిత భాష, ఇది అన్ని అధికారిక ప్రయోజనాలకు అంటే ప్రభుత్వ పనులకు ఉపయోగించబడుతుంది . మండల రాజభాష అమలు కమిటీ యొక్క త్రైమాసిక సమావేశంలో గృహ మంత్రిత్వ శాఖ నిర్ణయించిన వార్షిక లక్ష్యాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా వైద్య విభాగం హిందీలో నిర్వహించిన పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే హిందీ ప్రశ్నోత్తర (క్విజ్) పోటీలో విజయం సాధించిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ సూపరెండెంట్ వేణు గోపాల్ రెడ్డి మరియు రైల్వే హాస్పిటల్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

పరిగి విద్యాలయంలో చదువుల తల్లి సరస్వతి వినాయక విగ్రహాల ప్రతిష్ట

పరిగి మార్చి 12 (ప్రభాత వార్త):

పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సరస్వతి దేవి వినాయక విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో నూతన ఆలయం నిర్మించి విగ్రహాలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు విద్యార్థులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజానీకం పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన ఆలయ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు

03ATP12_03ATP12.qxd 12-03-2026 PM 11:02 Page 1

ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భావం

- జగన్ పాలనలో ప్రజలంతా సుభిక్షం - ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

పామిడి,
మార్చి 12 ప్రభాతవార్త

ప్రజలకు అంగా వైసీపీ ఆవిర్భవించిందని ఆపార్టీ కన్వీ నర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన వైపీసీ శ్రేణులు గురువారం ఆపార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా నాగూర్ ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలన సంక్షేమానికి కేరా ఫ్ అడ్రస్‌గా మారిపోయి అమలు చేసిన పథకాల ఫలాలు నేరుగా ప్రజల ధరికి చేర్చటం ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. వైసీపీ ఆవిర్భావం చారిత్రాత్మకం అని రాబోయేది జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే అన్నారు.

అనేక హామీలను గుప్పించి అధికారాన్ని చేపట్టిన ఎన్డీఏ ప్రభు త్వం ఇచ్చిన హామీలను గాలికొ దలటం ఫలితంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైం దని ద్వజ మెత్తారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీని గెలిపించి జగన్మో హన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయటానికి సైని కుల్లా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ నాయకులు పామిడి సూరి, తుల్లాబాయ్, మహేశ్వర్‌రెడ్డి, రామచంద్ర, సల్లావుద్దీన్, అబూ సాలెహ్, మహ బూబ్‌బాషా, రాజు, రామ్మో హన్‌రెడ్డి, శివ, సుంకన్న, గోపాల్, నాగేష్, దేవరాజ్, నీలకం ఠారెడ్డి, ఉదయ్, షాషావలి, మద్దికేర బాషా, బాల్‌రెడ్డి, సుధాకర్, నాగేశ్వ ర్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, కాశిం, వెంకటేష్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పార్టీ ఆవిర్భావ దినోత్సవ కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం.

ఘనంగా 16వ వసంతాల ఆవిర్భావ దినోత్సవం

నార్పల మార్చి12, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ వసంతాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి అధ్యక్షు లలో స్థానిక మండల కేంద్రంలోని శివ కళా జ్యోతి ప్రాంగణంలో ఉన్న డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, వేడుకను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్పల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ. ..వైఎస్ఆర్ మరణం తర్వాత ఏర్పడిన క్లిష్ట పరి స్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేదాల కన్నీళ్ల తుల వడానికి ఆవిర్భవించిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి, 2019లో అఖండ మెజారి టీతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిం దన్నారు. కరోనా సమయంలో కూడా సంక్షేమం ఆగ కుండా అందించిన గొప్ప ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెడుతున్నారని, దౌర్జన్యలు విజృంభిస్తున్నారని విమర్శించారు. 2029లో జగన్నను ముఖ్యమంత్రిగా, అలాగే సింగనమల ఎమ్మెల్యేగా డా" సాకే శైలజనాథ్ ని అఖండ మెజార్టీతో గెలిపించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ గవ్వల, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, ప్రభా దాస్, శ్రీరాములు, తుంపెర పక్కిరెడ్డి, ఆంజనే యులు, తలారి బయన్న, వెంకట నారాయణరెడ్డి, తుంపేర భయపరెడ్డి, కూరగానపల్లి భాస్కర్ రెడ్డి, మద్దలపల్లి ఆనంద్, సోహెల్, గవ్వల సాయి కృష్ణ, బాలనాగి బయన్న, గోపాల్ రెడ్డి,అమీర్ భాష, పాల్గొన్నారు

మాట్లాడు తున్న నార్పల సత్య నారాయణ రెడ్డి

గార్లదిన్నెలో వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

.గార్లదిన్నె,
మార్చి 12,ప్రభాతవార్త:

గార్లదిన్నె మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధులకు బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వైస్సార్సీపీ మ ండల కన్వీనర్ ఎల్లారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ పార్టీ 15 సంవత్స రాలు పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతు న్న సందర్భంగా కార్యకర్తలకు శుభా కాంక్షలు తెలి పా రు.ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, పుల్లారెడ్డి, చీమల శ్రీనివాసులు, అట్టే శ్రీనివాసులు, ఇల్లూరు ఆదినారాయణ, కల్లూరు చితంబర రెడ్డి, పీరా, పెద్దన్న, తుర్పింటి శ్రీనివాసులు, గాంధీ తదితర నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గార్లదిన్నె పిహెచ్సీలో వృద్ధులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైస్సార్సీపీ నాయకులు


రాజశేఖర రెడ్డి విగ్రహం వద్ద సంబరాలు జరుపుకుంటున్న వైస్సార్సీపీ నాయకులు

ఎమ్మెల్యే ప్రసాద్ పై ఆరోపణలు చేయడం నరికాదు

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు

అనంతపురం కల్చరల్, మార్చి 12 ప్రభాతవార్త

కదిరి లక్ష్మినరసింహస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా స్వామివారి రథోత్సవంలో తనను రానీయకుండా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అడ్డుకున్నారంటూ బీజేపీ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి లేనిపోని ఆరోపణలు చేయడం నరికాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వర్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ యాదవ్‌లు మాట్లాడుతూ.. కదిరి లక్ష్మినరసింహస్వామి తిరునాళ్లలో రథోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా బీజేపీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డిని రానీయకుండా ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ అడ్డుకున్నారని ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేను రాజకీయంగా ఇబ్బందులు పెట్టేలా విష్ణువ ర్ధన్ రెడ్డి వ్యాఖ్యలున్నాయన్నారు. బిసిలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఏ పార్టీలో ఉన్నప్పటికీ బీసీలను అణగదొక్కాలని చూస్తే ఊరుకోమన్నారు. వెంటనే విష్ణువర్ధన్ రెడ్డి ఇలాంటి ఆరోపణలు మానుకుని క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదరి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కేశవ, బీసీ నాయకులు బాలకృష్ణ పాల్గొన్నారు.

నేడు అన్నదాత సుఖీభవ - ఏఓ అన్వేష్‌కుమార్

శింగనమల, మార్చి 12 ప్రభాతవార్త

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులు మీదుగా అన్నదాత సుఖీభవ 3వ విడత రూ.4 వేలు, పిఎం కిసాన్ 22వ విడత 2వేల రూపాయలు వెరసి 6వేలు ఒక రైతు కుటుంబానికి జమా చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృష్ణ జిల్లా గన్నవరం నియోజకవర్గం నుంచి సాయంత్రం 4 గంటలకు ప్రారంభిస్తారని, భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సాయంత్రం 4 గంటలకు అస్సాం రాష్ట్రంలోని గౌహతి నుంచి ప్రారంభిస్తారని, శింగనమల మండల పరిధిలో 8,688 మంది రైతు కుటుంబాలకు అన్న దాత సుఖీభవ కింద 3.48 కోట్లు పిఎం కిసాన్ కింద 1.72 కోట్లు వెరసి 5.20 కోట్లు రైతుల ఖాతాల్లో జమా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మం డలంలోని ప్రతి రైతు సేవా కేంద్రాలలో ప్రత్యక్ష ప్రసారం చేయడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు రైతులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఏఓ అన్వేష్ కుమార్

ప్రభుత్వం నిర్దేశించిన విధంగా లక్ష్యాన్ని చేరుకోవాలి

- డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా

- పంచాయతీల వారిగా మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

పామిడి, మార్చి 12 ప్రభాతవార్త

వికసిత్ భారత్ జీ రాంజీ పథకం అమలులో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం నందు వికసిత్ భారత్ జీ రాంజీ పథకం సిబ్బందితో గురువారం కార్మిక సమీకరణ, కార్మిక బడ్జెట్ ఇతర అంశాలపై డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా సమీక్షించారు. వికసిత్ భారత్ జీ రాంజీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. వేసవికాలంలో కార్మికులకు వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని తెలియజేస్తూ పంచాయతీల వారిగా మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ తేజోష్ణ, ఏపీఓ ఆదినారాయణమ్మ, టెక్నికల్, అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో సమీక్షిస్తున్న డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా


మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్న దృశ్యం.

నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

గార్లదిన్నె, మార్చి 12, ప్రభాతవార్త:

బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో, ఉమ్మడి అనంతపురం ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవ రెడ్డి సహకారంతో గార్లదిన్నెలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు ఆరోగ్య అవ గాహన శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆర్ఆర్‌బి రైల్వే రిక్రూట్ మెంట్ గ్రూప్-డికి ఉచిత శిక్షణ

అనంతపురం న్యూటౌన్, మార్చి 12 ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు ఆర్ఆర్‌బి రైల్వే రిక్రూట్‌మెంట్ గ్రూప్-డి పరీక్షలకు అర్హులైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుంచి దరఖా స్తులను స్వీకరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు ఖుష్బూ కొఠారి ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ నెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాల యంలో ఫోన్ నెంబర్లు 9704204905, 9550250770, 77999 95568 సంప్రదించాలని డిడి తెలియజేశారు.

నవభారత్ పాఠశాలలో ఘనంగా సరస్వతీ పూజ

అనంతపురం న్యూటౌన్,
మార్చి 12 ప్రభాతవార్త

నవభారత్ పాఠశాలలో ఘనంగా సరస్వతీ పూజా కార్యక్రమం భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ నిట్టూరు శశి భూషణ్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు ఉపా ధ్యాయుల మార్గదర్శకంలో పరీక్షలకు సిద్ధమయ్యారని, మీ పట్టుదల, క్రమశిక్షణ తప్పకుండా రాబోవు పబ్లిక్ పరీక్షలలో ఎటువంటి ఒత్తిడి లేకుండా మీరు మంచి మార్కులు సాధిస్తారనే నమ్మకం ఉందని తెలియచేశారు. ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు కృష్ణవేణి మాట్లాడుతూ. పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పదవతరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

సరస్వతి పూజా కార్యక్రమంలో విద్యార్థులు

దండు శ్రీనివాస్‌కి డాక్టరేట్ ప్రధానం

అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో సుదీర్ఘ పరిశోధనలో భాగంగా అనంతపురం జేఎన్టీయూ యూనివర్సిటీ దండు శ్రీనివాస్‌కి డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రొ.డాక్టర్ ఎం.రామశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో "ఆప్టిమల్ ప్లేస్‌మెంట్ ఆఫ్ ఇవి చార్జింగ్ స్టేషన్స్ అండ్ డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్స్ ఇన్ రేడియల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం" అనే అంశంపై పరిశోధన చేశారు. పరిశోధక విద్యార్థి దండు శ్రీనివాస్ అనంతపురం జిల్లా రాప్తాడు వాసి. తను శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, జెఎన్‌టియుఏ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగంలో పిహెచ్‌డి పట్టాను పొందాడు. ఈ సందర్భంగా దండు శ్రీనివాస్‌ని పలువురు అభినందించారు.

అహుడ గ్రీవెన్స్ త్వరితగతిన పరిష్కరించాలి

అహుడ సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డి

అనంతపురం,
మార్చి 12 ప్రభాతవార్త

అనంతపురము హిం దూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో వస్తున్న గ్రీవెన్స్ త్వరితగతిన పరిష్కరించాలని అహుడ సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డి ఆదేశిం చారు. గురువారం నగరంలోని అహుడ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా నారాయణపురం పంచాయతీలో ఎలైట్ అపార్ట్మెంట్‌లో పార్కింగ్ స్థలాన్ని షాపింగ్ కాంప్లెక్స్‌గా మారుస్తున్నారని, దానిపై తగిన చర్యలు తీసుకోవాలని అర్జీదారులు అర్జీ అందించారు. మార్ట్ గేజ్ పరిశీలన చేయాలని అర్జీ అందించారు. ఉప్పరపల్లిలో అనధికార లేఅవుట్ లో భవనం కడుతున్నారని, కక్కలపల్లి ఎల్ఆర్ఎస్ ఓపెన్ సైట్‌ని పరిశీలించాలని, ఎల్ఆర్ఎస్ అప్రూవల్ కావాలని అర్జీలు సమర్పించగా, అర్జీలను వేగంగా పరిష్కరించాలని అహుడ సెక్రటరీ ఆదేశించారు. పరిగి చుట్టుపక్కల పరిధిలో అనధికార లేఅవుట్లపై ప్రత్యేక డ్రైవ్ లు వేసి తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అహుడ పిఓ ఇషాక్, ఇంజనీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జెపిఓ హరీష్ చౌదరి, డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి

జీవ వైవిధ్య పంటలపై అవగాహన సదస్సు

- డిపిఎం లక్ష్మణ్‌నాయక్

శింగనమల,
మార్చి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని సోదనపల్లి యూనిట్ చిన్నమట్ల గొంది గ్రామంలో బుధవారం జీవ వైవిధ్య పంటలపై రైతులకు డిపిఎం లక్ష్మానాయక్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు. స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ డా.నవీన్, రైతులకు సూచనలు, సలహాలు అందజే శారు. రైతు రాజేంద్ర ప్రసాద్ పొలంలో 1.5 ఎకరాలలో పిఎండిఎస్ ఆరు రకాల ప్రధాన పంటలు, 20 రకాల వైవిధ్య పంటలు, విత్తనాలు బీజాంమృతంతో శుద్దిచేసి ఘన జీవా మృతంతో పాటు విత్తడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ సిబ్బంది, యూనిట్ ఇన్‌చార్జ్ రైతులు, టిపిసి ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

విత్తనం వేస్తున్న దృశ్యం

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

హౌసింగ్ పిడి శైలజా

శింగనమల,
మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన 2.0 కింద మంజూరు అయిన గృహాలను గురువారం హౌసింగ్ పిడి శైలజా, డిఈ రామ్మూర్తితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె నిర్మాణంలో ఉన్న ప్రతి ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె లబ్దిదారులతో మాట్లాడుతూ.. నిర్మాణం ప్రారంభిస్తున్న లబ్దిదారులకు బిల్లు లు సక్రమంగా అందే విధంగా చూస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇన్స్ పెక్టర్ పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న ఇంటిని పరిశీలిస్తున్న హౌసింగ్ పిడి శైలజా

లక్ష్మినరసింహస్వామి దేవాలయానికి విరాళం

శింగనమల,
మార్చి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన శ్రీ లక్ష్మినర సింహస్వామి ఆలయానికి ఉగాది పండుగ సందర్భంగా పెయింటింగ్ ఖర్చుల నిమిత్తం గ్రామస్తుల వినతి మేరకు నాగలగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయ కుడు దాసరి వెంకటరమణ రూ.8వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమ ంలో నాగభూషణం, తిరుపాలు, నాగేంద్ర, చిన్న పోతులయ్య, నారాయణ, ఓబుళపతి, నాగభూషణ, నాగేంద్ర, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దాసరి వెంకటరమణ

పోరాటాలతో పుట్టి.. ప్రజల ఆశీర్వాదాలతో ఎదిగిన ప్రజా పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ !

- ప్రజారాజకంగా వైసిపి ఐదేళ్ల పాలన ! - ఘనంగా 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాప్తాడు, మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వ యకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు ఉత్సా హంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు నియోజకవర్గ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ సాకే వెంకటేష్, యూత్ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, లాయర్ నాగిరెడ్డి, దివంగత నేత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి పార్టీ జెండాలను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయన తండ్రి సాక్షిగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ 15 సంవత్సరాల ప్రయాణంలో అనేక విజయాలు పోరాటాల మధ్య పుట్టి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగిన ప్రజాపార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పార్టీ పెట్టడమే కాకుండా దేశం మొత్తంలోనే ఏ పార్టీతో పొత్తు లేకుండా సింగల్‌గా పోటీ చేసిన దమ్మున్న నాయకుడు పెట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటూ వ్యాఖ్యానించారు. పార్టీలో జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో పనిచేయడం మన అందరం గర్వప డాల్సిందేనని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో వైసిపి అడుగులు వేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెడుతు న్నారని దౌర్జన్య పరులు విజృంభిస్తున్నారని విమర్శించారు. అధికార పార్టీ చేస్తున్న అరాచకాలు దౌర్జన్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొ న్నా రు. పార్టీ జెండాను ఎగురవేసి నినాదాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యాలు

ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- రాష్ట విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వై.ప్రణయ్ రెడ్డి

కూడేరు, మార్చి 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువనేత రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణయ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొ న్నారు. తదనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ స్థానిక ఎంపీటీసీ భర్త జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు తోపుదర్తి రామాంజనేయులు, రామదుర్గం కిష్టప్ప, వడ్డే గంగాధర్ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షులు కమ్మూరు రంగారెడ్డి, మండల వ్యాప్తంగా ఉన్న వైయస్సార్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కూడేరు ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు మండల వ్యాప్తంగా గ్రామ గ్రామీణ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు.

వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పిస్తున్న దృశ్యం

16 సంవత్సరాల వైసిపి పార్టీ ఆవిర్భ దినోత్సవంగా కేక్ కట్ చేస్తున్న ప్రణయ్ రెడ్డి

జర్నలిస్టులకు ఉచిత కంటి పరీక్షలు అద్దాలు పంపిణీ

- మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో

ఇటీవల కాలంలో వర్కింగ్ జర్నలిస్టులకు కంప్యూటర్ ప్రతిరోజు వార్తలు రూపంలో విపరీతంగా పని చేస్తుండడంతో పెద్ద ఎత్తున జర్నలిస్టులకు కంటి సమస్యలు వస్తున్నాయి వాటి సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతో శ్రీ సత్య సాయి, అనంతపురం జిల్లాలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యము సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 17 వ తారీకున అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలి ంగారెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన రాష్ట్ర అధ్యక్షులు అంకుశం పత్రిక ఎడిటర్ మచ్చా రామలింగారెడ్డి 98491 52149, 738695 8666, వర్కింగ్ జర్న లిస్ట్ యూనియన్ అధ్యక్షులు షాకీర్ సెల్ ఫోన్ నెంబర్ 8074 586 699, జర్నలిస్టు డెవలప్మె ంట్ సొసైటీ కోడిమి జర్నలిస్ట్ కాలనీ కార్యదర్శి విజయ రాజు సెల్ నెంబర్ 9490 062555 లో సం ప్రదించాలని కోరారు.

మచ్చా రామలింగారెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎదిగిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ

మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్

బుక్కరాయసముద్రం,
మార్చి 12 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎదిగిన పార్టీ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అని మాజీ మంత్రి శింగనమల నియోజకవర్గం సమ న్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు.గురువారం బుక్కరాయసముద్రం మండల కేంత్రదంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ మండల అధ్య క్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ నాయకత్వంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి,వైయస్సార్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులు అర్పించి వైకాపా పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం కేక్ కటిం గ్‌చేశారు.ఈ సందర్భంగా శైలజనాథ్ మాట్లడుతూ వైకాపా అదికారం లో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్‌రెడ్డి సారథ్యంలో సామాజిక న్యాయాన్ని అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.ఆయన పరిపాలనలో గ్రామ వార్డు సచివాలయం,రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ కమ్యూనిటీ సెంటర్లను గ్రామాల్లోనే ఏర్పాటు చేసి ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలతోపాటు సంక్షేమ పథకాలు అంది ంచిన ఘనత వైసీపీ పార్టీకి చెందుతున్నారు.ఈ కార్యక్ర మంలో వారితో పాటు వైసీపీ నాయకులు కొత్తపల్లి నగలింగారెడ్డి, కొర్రపాడు భాస్కర్‌రెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్,పూల నారాయణస్వామి,నందినేని మల్లి, ముత్యాలశీనా, సర్పంచులు పార్వతి, శ్రీనివాసురెడ్డి, ముసలన్న, రేకుల కుంట నారాయణ స్వామి,గాంధీనగర్ ఆది, చెరుకూరి ఆది,వడియంపేట అంజి,బయపరెడ్డి ,రంగారాయల్, మాజీ డీలర్ సత్తి, నిమ్మల భాస్కర్, నందినేని సత్యనారాయణ,పూల రంగా,రోటరీపురం గంగరాజు ,నాగ, నాగరాజు,తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

వైకాపా పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి శైలజనాథ్,

ఆవిర్భావదినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న శైలజనాథ్

అగ్నికి ఆహుతి అయిన అరటితోట రైతుకు ఆర్థిక సహాయం

బుక్కరాయసముద్రం మార్చి 12 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని సిద్దరాంపురం గ్రామానికి చెందిన అరటితోట రైతులు వెంకటేష్, గోవర్దన్,శ్రీనివాసులు కు సంబందించిన 9 ఎకరాల్లో ఉన్న అరటితోట మంటల్లో పూర్తిగా కాలిపోవడంతో దాదాపు 20 లక్షలు నష్టం జరిగిందని రైతులు తెలిపారు..విషయంతెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి గురువారం కాలిపోయిన అరటితోటను సందర్శించి రైతులు వెంకటేష్,శ్రీని వాసులు, గోవర్దన్ పరామర్శి ంచి మీకు అండగా టిడిపి పార్టీ ఉంటుందని వారికి భరోసా కల్పించి రైతులకు 10,000 ల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

అరటి రైతులకు ఆర్థిక సహాయం చేస్తున్న రామలింగారెడ్డి

నేడు 3వ విడత అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

బుక్కరాయసముద్రం మార్చి 12 ప్రభాతవార్త

నేడు 3వ విడత అన్నదాత సుఖీభవ,పిఎంకిసాన్ నిధులు విడుదలచేయనున్నట్లు మండల వ్యవసాయశాఖ అదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నధాత సుఖీభవ 3వ విడత రాష్ట్ర ప్రభుత్వం రూ,4000 లు,కేంద్ర ప్రభుత్వం పిఎంకిసాన్ నిధులు 2000 రూపాయలు మెత్తం ఆరు వేలరూపాయలు రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగతుంది. బుక్కరాయసముద్రం మండలానికి 8657 మంది రైతు కుటుంబాలకు అన్నదాతసుఖీభవ కింద 3.46 కోట్లురూపాయలు,పిఎంకిసాన్ కింద 1.52 కోట్ల రూపాయలు మెత్తం 4.98 కోట్ల రూపాయలు జమకానున్నాయి.

ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృష్ణా జిల్లా గనన్నవరం నియోజకవర్గంలో సాయింత్రం 4 గంటలకు,అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి అస్సాం రాష్ట్రం లోని గౌహతి లో ప్రారంబి ంచనున్నారు. మండలంలోని ప్రతి రైతు రైతు సేవా కేంద్రంలో సాయంత్రం ముఖ్యమంత్రి,ప్రధానమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయబడును.

ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు రైతులు హాజరు కావాల్సిందిగా కోరడమైనది.

CHANGE OF NAME

I, CHINNA KRISHNAMMA KURUBA (Old Name), W/o. KURUBA ADINARAYANA, resident of D.No: 4-838-1, Shiva Nagar, Dharmavaram, Sri Sathya Sai-515671, A.P. I have changed my name as **KURUBA CHENNA KRISHNAMMA** (New Name), W/o. KURUBA ADINARAYANA. Hereafter my name is known as **KURUBA CHENNA KRISHNAMMA** (New Name), KURUBA ADINARAYANA.

04ATP12_04ATP12.qxd 12-03-2026 PM 11:02 Page 1

త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

- గ్రామీణ నీటి సరఫరా అధికారుల సమావేశంలోఎమ్మెల్యే కందికుంట

కదిరి, మార్చి 12 ప్రభాతవార్త

కదిరి నియోజవర్గంలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశించారు. గురువారం పట్టణంలోని రోడ్ల భవనాల అతిథి గృహంలో డివిజన్ పరిధిలోని గ్రామీణ నీటి సరఫరా అధికారులతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తమ నియోజకవర్గ పరిధిలో ఏ గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని పైప్ లైన్ మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులుకు సూచించారు. త్రాగు నీటికి ఎటువంటి అంతరాయాలు రాకుండా చూడాలన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్త కుండా తక్షణం చేపట్టాల్సిన కీలక పనుల ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని అధికా రులను ఎమ్మెల్యే కందికుంట ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎల్‌డిఓ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ, ఎంపీడీఓలు, ఈఓఆర్‌డిలు, ఇంజ నీరింగ్ అధికారులు టీడీపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పీ.వి. పవన్ కుమార్ రెడ్డి, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

పేదల సంక్షేమానికి అంకిత భావంతో పనిచేసిన నాయకుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

- కలిసి కట్టుగా పని చేసి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందాం

- మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్

శింగనమల, మార్చి 12 ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పని చేసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనిమాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్ అన్నారు. గురువారం వైఎస్ఆర్‌సిపి 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శింగనమల మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ దివంగత నేత వైఎస్.రాజ శేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం వైఎస్ ఆర్‌సిపి జెండా ఆవిష్కరించి వైఎస్ఆర్‌సిపి నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డా.సాకేశైలజానాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, ప్రజ లకు మేలు చేసేందుకు కూటమికి అవకాశం ఇస్తే పాలనను పక్కన పెట్టి దోచుకుంటున్నారని వ్యాఖ్యానించారు.ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ కూటమి అక్రమాలను బయటికి రాకుండా గొంతు నొక్కేస్తున్నారని విమర్శిం చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వ ంలో ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సిపి రాజకీయం చేస్తూ పోరాటం చేస్తోందంటూ గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలను కష్టాల్లోకి నెట్టి ప్రజా ధనాన్ని అడ్డగోలుగా దోచుకుంటోందని విమర్శించారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. వైఎస్ ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ కమిటీలను బలంగా పని చేయించుకో వాల్సి న బాధ్యత మనందరిపైనా ఉందని ఆయన గుర్తు చేశారు. అందరం కలిసి కట్టుగా పని చేసి రానున్న సాధారణ ఎన్నికల్లో మన అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్‌సిపి మండల కన్వీనర్ ఆల మూరు పరందామ రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు బండ్లపల్లిప్రతా ప్‌రెడ్డి, తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, మాజీ సమన్వయ కర్త వీరాంజి నేయులు, బండి లలితా కళ్యాణి, శ్రీనివాసులు నాయక్, ఎన్‌వి.నారాయణ, బండి శ్రీనివాసులు, బెస్త గోపాల్, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, బండమీదపల్లి భాస్కర్‌రెడ్డి, గురుమూర్తిరెడ్డి, ఉల్లికల్లు వెంకటనారాయణ, దాసరి వెంకటరమణ, బాలకృష్ణ, నాగలింగ, గురుగుంట్ల సర్పంచు వెంకటరాముడు, చెరువు సర్పంచు వెంకటనారాయణ, డా.శివశంకర్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

ముతవల్లిలకు, ఇమామ్‌లకు వస్త్రాలు పంపిణీ

ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాం - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, మార్చి 12 ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కళ్యాణదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో గురువారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు ముతవల్లిలు, ఇమామ్‌లకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సోదరుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతతో పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమానికి రూ.6 వేల కోట్లు కేటాయించడం ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ఇస్తున్న ప్రాముఖ్యతకు నిదర్శనమని పేర్కొ న్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మైనార్టీలకు సంక్షే మం, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా అమల వుతున్నాయని ఆయన తెలిపారు. రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమై నదని, ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందుతో పాటు ముస్లిం మైనార్టీ సోదరులకు వస్త్రాలు లేదా కానుకలు అందజేయడం ఆనవాయితీగా కొనసాగిస్తు న్నామని ఎమ్మెల్యే చెప్పారు. ముస్లిం సోదరుల కుటుంబాలను కూడా తన కుటుంబ సభ్యులుగానే భావిస్తూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాజరైన ముతవల్లి లు మత పెద్దలు

నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

- అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు

రాయదుర్గం మార్చి 12 ప్రభాతవార్త

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల ఇంజనీర్లు, అధికారులను ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆదేశించారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం సాయంత్రం గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఎంపీడీవోలు, మున్సిపల్, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాయదు ర్గం నియోజకవర్గ పరిధిలో ముందస్తు ప్రణాళికతో మంచినీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పల్లెల్లో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. అలాగే రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్, ఇంజ నీర్లతో పాటు శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం సిబ్బందితో సమన్వయంతో వ్యవ హరించాలన్నారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి తాగునీటి పరిస్థితిపై సమీక్షించుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉందో ముందే గుర్తించి అవసరమైన పనులు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవస రమైన చోట్ల బోర్ల మరమ్మతు, కొత్త బోర్ల ఏర్పాటు, మోటర్ల కొనుగోలుకు రూ.93 లక్షలు అవసరం అవుతుందని అధికారులు ప్రతిపాది ంచారు. రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో మరో రూ.55 లక్షలు అవసరమని మున్సిపల్ అధికారులు నివేది ంచారు. వీటితో పాటు నియో జకవర్గ పరిధిలో 114 జనావా సాలకు తాగునీరు అందిస్తున్న శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం నిర్వహణపై సంబంధిత అధికా రులతో ఎమ్మెల్యే చర్చించారు. ఆయా ప్రాంతాల్లో తాగు నీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. నిర్వహణకు ఎంత నిధు లు అవసరమో అంచనా వేసి రెండు, మూడు రోజుల్లో సమగ్ర నివేదిక సమ ర్పించాలన్నారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమి షనర్ దివాకర్ రెడ్డి, డీ.ఈ. సురేష్, ఆర్.డబ్ల్యూ.ఎస్, డి.ఈ. రా మారావు, అయిదు మండలాల ఎంపీడీఓలు, ఆర్. డబ్ల్యూ.ఎస్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

వైసీపీ నీచ రాజకీయాలకు పాల్పడితే చట్ట పరిధిలో చర్యలు తప్పవు

కోడి కోసం భార్యభర్తలపై దాడి చేయడం దారుణం - వైసీపీ నాయకుల దాడిలో గాయపడిన దంపతులకు పరామర్శ - కేవలం కక్ష సాధింపులతోనే దాడులు దారుణం - ఆసుపత్రిలో బాధితులకు మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయం

కళ్యాణదుర్గం, మార్చి 12 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం మండలం కదదరకుంట గ్రామానికి చెందిన చౌకధాన్యపు డీలర్ యర్రపరెడ్డి మరియు ఆయన భార్య మంజులపై జరిగిన దాడి ఘటనపై ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడి విషయంలో చిన్న గొడవను కారణంగా చూపుతూ వైసీపీకి చెందిన కొందరు నాయకులు భార్యభర్తలపై దాడి చేయడం దారుణమని ఆయన అన్నారు. వైసీపీ నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడిన యర్రపరెడ్డి దంపతులను గురువారం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రశాంతంగా ఉన్న కళ్యాణదుర్గం ప్రాంతంలో వైసీపీకి చెందిన కొందరు చిల్లర నాయకులు కేవలం కక్ష సాధింపులతోనే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కోడి విషయంలో జరిగిన చిన్న వివాదాన్ని పెద్ద గొడవగా మార్చి దంపతులపై దాడి చేయడం అమానుషమని అన్నారు. ఇలాంటి ఘటనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికా రులను కోరినట్లు తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా జీవించే హక్కును ఎవ్వరూ భంగం కలిగించకూడదని, వైసీపీ నాయకులు ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడితే చట్ట పరిధిలో తప్పకుండా చర్యలు తీసుకుం టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హెచ్చరించారు.

దాడి సంఘటనపై పోలీసులకు వివరాలు తెలుపుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

ఆలయ నిర్మాణానికి చేయూతనివ్వండి

యాడికి(తాడిపత్రి), మార్చి12,ప్రభాతవార్తః

దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భక్తులు, ఆస్తికులు చేయూతనివ్వాలని ఆలయ నిర్వహకులు మారుతి స్వామి తెలిపారు. ఆలయ నిర్మాణ ప్రదేశంలో గురువారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. స్థానిక జేసీడీఆర్ కళాశాల వెనుక వైపు ఉన్న స్థలంలో భక్తుల సహకారంతో పెద్ద ఎత్తున అమ్మవారి, స్వామివారి విగ్రహాల ప్రతిష్ఠ, ఆలయ నిర్మాణం పూర్తి చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. దుర్గామాత భక్తుల సంకల్పంతోనే ఈ గుడి నిర్మాణం చేపట్టామని, దాతలు సహకరిస్తే అతి త్వరలోనే గుడి నిర్మాణం పూర్తి చేసి అమ్మవారిని భక్తులకు చేరువ చేస్తామని మారుతి స్వామి తెలిపారు. గురువారం నిర్వహించిన ప్రత్యేక పూజలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పురోహితులు, భక్తులు

వైఎస్ఆర్ ఆశయ సాధనకే వైసిపి ఏర్పాటు

- కూటమి దుష్ట దౌర్జన్యాలపై పోరాడుతాం - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను, ఆకాంక్షలను కొనసాగించేందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, మేయర్ మహ్మద్ వసీంలతోపాటు పార్టీ నేతలతో కలిసి వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు మేలు చేయాలన్న దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా వైసిపి ఏర్పడిందన్నారు. వైసిపి ఆవిర్భావం నుంచి అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజా సమస్యల పరిష్కారానికే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రతిపక్ష నేతగా సుదీర్ఘ పాదయాత్ర చేసిన పార్టీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజల కష్టాలను, ఇబ్బందులను గుర్తించి అధికారంలోకి రాగానే నవరత్నాలు అందిస్తామని హామీ ఇచ్చాన్నారు. ప్రజా మద్దతుతో అధికారంలోకి వచ్చి ముఖ్య మం త్రిగా వైఎస్. జగన్ మోహా న్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నా టి నుంచి ఐదేళ్లపాటు ప్రజా సంక్షేమ పథకాలకే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత సాధించారన్నారు. అయితే గత ఎన్నికల్లో వైసిపి కంటే రెట్టింపు సంక్షేమాన్ని అంది స్తామని ప్రజలను మభ్య పెట్టి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షే మాన్ని పక్కన పెట్టి దాడులు, దౌర్జన్యాలు, ప్రజల ఆస్తుల కబ్జాలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. అనంతపురం వంటి ప్రాం తాల్లో కూటమి ప్రజా ప్రతినిధుల అవినీతి పెరిగిపోయిందన్నారు. ఎవరి ఆస్తులు ఎప్పుడు లాక్కుం టారన్న భయం ప్రజ ల్లో ఉందని విమర్శించారు. అధికార పార్టీ నేతల దుష్ట దౌర్జన్యాలపై వైసిపి పోరాడు తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

చదువుతోపాటు నైపుణ్యాలు అవసరం - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, మార్చి 12 ప్రభాతవార్త

నేటి ఏఐ యుగంలో చదువుతోపాటు నైపుణ్యాలను పెంపొందిం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెఎన్‌టి యుఏ విసి సుదర్శన్‌రావు సూచించారు. జెఎన్‌టియుఏ ఆడిటోరియంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న కమ్యునికేషన్ రీసెర్చ్ అండ్ కెరీర్ రీడీనెస్ సదస్సులో జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెఎన్‌టి యుఏ విసి సుదర్శన్‌రావు మాట్లాడు తూ.. ప్రస్తుతం వస్తున్న ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని పరిశోధన పత్రాలను మెరుగుగా రాయవచ్చునని సూచిం చారు. ఏఐ టెక్నాలజీతో నూతన బోధన పద్ధతులను ప్రతి ఒక్కరు అలవర్చు కోవాలని ఆయన సూచించారు. అధ్యాపకులు నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అర్థమ య్యేలా బోధించేందుకు నూతన టెక్నాలజీ ఎంతో దోహదప డుతుందని ఆయన పేర్కొన్నారు. పరిశోధన రంగంలో విప్లవాత్మక ఆవిష్కరణలకు నాంది కావాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. నూతన సాంకేతికపై అధ్యాప కులకు నైపుణ్య శిక్షణ అందిస్తే వారు మరింత ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్ర మాలు నూతన విషయాలను తెలుసుకు నేందుకు ఉపా ధ్యాయులకు ఎంతో ఉపయోగపడుతుం దని, తద్వారా విద్యార్థులకు అవసరమైన నూతన విషయాలను బోధించేందుకు దోహదపడు తాయని సూచిం చారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ సత్యనారాయణ, కో కన్వీనర్లు శోభ బిందు, ఓం ప్రకాష్ తదిత రులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అత్తింటి ముందు ఇద్దరు బిడ్డలతో కోడలు బైటాయింపు..!

- తాను ఉంటున్న ఇంట్లోకి వెళ్లకుండా తాళం వేశారని ఆవేదన - డయల్ 100కు ఫోన్ చేసిన బాధితురాలి కుటుంబ సభ్యులు - భర్త రెండో పెళ్లి చేసుకొని తనను వదిలేశాడని ఆగ్రహం - పోలీసుల సమక్షంలోనే కొట్టుకున్న పుట్టినింటి, మెట్టినింటివారు

ఉరవకొండ, మార్చి 12 ప్రభాతవార్త

తనను ఇంట్లోకి అను మతించాలంటూ తాళం వేసిన తాను నివాసముంటున్న అత్తింటి ముందు కోడలు మలిగేలి రిజ్వానా తన ఇద్దరు బిడ్డలు సుమేరా, ఆరీజ్‌జైన్‌తో కలిసి బైటాయించిన ఘటన గురువారం పట్టణంలోని 1వ వార్డు పాత బళ్లారి రోడ్డులో చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే బాధి తురాలి తరపున బంధువులు డయల్ 100కు ఫోన్ చేయగా ఇద్దరు కానిస్టే బుళ్లు అక్కడికి చేరుకొని బాధితురాలి అత్తమాలను విచారిస్తుండగా మెట్టినింటి, పుట్టినింటి వారి మధ్య మాటమాట పెరిగి పోలీసుల సమక్షంలో కొట్టుకున్నారు. బాధితురాలు రిజ్వానా కథనం మేరకు వివరాల్లో వెళితే...గుంతకల్లు పట్టణానికి చెందిన తనకు 2014 ఫిబ్రవరి 18న ఉరవకొండ పట్టణానికి చెందిన షాబాజ్‌తో వివాహం జరిగిందని బాధితురాలు రిజ్వానా తెలిపింది. మూడేళ్లపాటు తమ సంసారం సాఫీగానే సాగిందని ఆ తరువాత నుండి తనను వేధింపులకు గురిచేస్తూ కొడుతూ చిత్రహింసలకు గురిచేస్తూ ఇంటి నుండి వెళ్లగొట్టారంది. తాను అక్కడి నుండి నా తల్లిదండ్రుల వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా 498ఎ కింద భర్త, అత్తమామలు, మరిదిపై కేసు నమోదైందన్నారు. తన తల్లిదండ్రులు కర్నాటక రాష్ట్రం హాస్పెట్‌లో జీవనోపాధి కోసం ఉంటు ండటంతో హాస్పెట్ కోర్టులో మేయింటనెన్స్ కేసు పెట్టగా అక్కడ కేసు విచార ణ ఉందన్నారు. అయితే తన భర్త కరోనా లాక్‌డౌన్ సమయంలో తనకు తెలియకుండా మరో యువ తిని పెళ్లి చేసుకున్నాడని తెలిపింది.

దీంతో తన తండ్రి మనోవేదనలకు గురైగుండె పోటుతో మరణించాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈక్రమంలో పెద్దల సమక్షంలో పంచాయతీ జరుగగా అత్తమామలు, భర్త, మరిది రాజీ ఒప్పంద పత్రం రాసి ఇచ్చారంది. తనను అత్తమామలు, రెండో భార్యతో భర్త ఉంటున్న ఇంటి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇంటిని తాను ఉండటానికి కేటాయించి మేయింటనెన్స్‌కు నెలకు 3వేల రూపాయలు ఇస్తుండగా అప్పటి నుండి తాను ఇద్దరు పిల్లలతో అక్కడే ఉంటున్నానని వివరించింది. ఈక్రమంలోనే తాను రెండు రోజుల క్రితం హాస్పెట్‌లో నడు స్తున్న మెయింటనెన్స్ కేసులో విచారణకై కోర్టుకు వెళ్లి ఉరవకొండకు తిరిగి రాగా తాను ఉంటున్న ఇంటికి తాళంవేసి నీవు ఇక్కడ ఉండకూడదని తరిమేశారని వివరించింది. నా భర్త మరో అమ్మాయిను పెళ్లి చేసుకొని తనను వదిలేసి కనీసం తాను స్వతంత్రంగా జీవిస్తున్న ఇంట్లో కూడా ఉండకుండా తరలి వేస్తున్నాడని తనకు న్యాయం చేయాలని వేడుకొంటోంది. కోర్టులో కేసులు పరిష్కారం కాకనే తనను అత్తమామలు, భర్త, మరిది తరిమి వేస్తున్నారని తాను ఇప్పుడు ఎక్కడికెళ్లాలని ఆవేదన వ్యక్తం చేస్తోంది. కాగా బాధితురాలి అత్తమామలు మాత్రం కోర్టులో కేసులు నడుస్తున్నాయని తీర్పులు వస్తే అందుకు అనుగుణంగా నడుచుకుంటామని చెబుతుండటం విశేషం.

తాళం వేసిన అత్తింటి ముందు తన ఇద్దరు బిడ్డలతో బైటాయించిన మలిగేలి రిజ్వానా

అత్తను విచారిస్తున్న పోలీసులు

కొట్టుకొంటున్న పుట్టినింటి, మెట్టినింటివారు

మరో గెలుపుకోసం..వైకాపా జెండా ఎగరేద్దాం..! : మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి, మార్చి 12, ప్రభాతవార్తః

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంతోనే రాష్ట్రంలో సంక్షేమానికి, సమానత్వానికి మార్గం సుగమం అయ్యిందని, మరో గెలుపుకోసం వైకాపా జెండా ఎగరేద్దామని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావించి 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన స్వగృహంలో గురువారం కేకును కత్తిరించి అభిమానులతో ఆనందాన్ని పంచుకున్నారు.పేద ప్రజల అభ్యున్నతి కోసం, సుపరిపాలనను గ్రామస్థాయికి తీసుకొనిపోవడం కోసం పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన విప్లవాత్మక మార్పులు దేశానికే ఆదర్శమయ్యాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజలతో మమేకమై పనిచేయాలని అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు. పార్టీ ఏర్పడిన 16 ఏళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన విప్లవాత్మకమైన మార్పులే రాష్ట్రంలో ఆయనకు తరగని జనాదర ణను కల్పించాయని పెద్దారెడ్డి అన్నారు. ఓ చిన్నారితో కేకును కత్తిరించి కార్యకర్తలకు పంచి పెట్టారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్సార్ విగ్రహం వద్దకు పట్టణ ద్వితీయ శ్రేణి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్‌బాషా తన ఇంటిలో నాయకులు, కార్యకర్తల మధ్యన కేకును కత్తిరించి పార్టీ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు పేరం స్వర్ణలత, కంచం ప్రభాకర్‌రెడ్డి, జిలాన్‌బాషా, వెన్నపూస వెంకట్రామిరెడ్డి,ఆర్‌సీ ఓబుళరెడ్డి,కాశీ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అభిమానుల మధ్య ఆవిర్భావ ఆనందాన్ని పంచుకుంటున్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి



అభిమానుల మధ్య ఆవిర్భావ ఆనందాన్ని పంచుకుంటున్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

ఈనెల 13న అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్"

మూడవ విడత ఆర్థిక సహాయం పంపిణీ

శ్రీ సత్య సాయి జిల్లా, మార్చి 12, ప్రభాతవార్త ప్రతినిధి

ఈనెల 13వ తేదీన"అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్" పథకాల కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మూడో విడత ఆర్థిక సహాయంను విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు కుటుంబాలకు సంవత్సరానికి మొత్తం రూ.20,000 ఆర్థిక సహాయం అందించేలా ఈ పథకాన్ని అమలు చేస్తోందనీ, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్నదాత సుఖీభవ కింద రూ.14,000 మరియు కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం కిసాన్ కింద రూ.6,000 అందజేయబడుతున్నాయన్నారు.

ఈ మొత్తాన్ని మూడో విడతగా అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకు రూ.4,000, పీఎం కిసాన్ కింద రూ.2,000 చొప్పున రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో మొత్తం 2,65,040 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.106.02 కోట్లు మరియు 2,46,262 మంది రైతులకు పీఎం కిసాన్ కింద రూ.49.25 కోట్లు చొప్పున మొత్తం రూ.155.27 కోట్ల ఆర్థిక సహాయం విడుదల అవుతున్నట్టు తెలియజేశారు. పుట్టపర్తి నియోజకవర్గం లో రూ.26.10 కోట్లు, ధర్మవరం నియోజకవర్గంలో రూ.22.81 కోట్లు, హిందూపురం నియోజకవర్గంలో రూ.12.69 కోట్లు, కదిరి నియోజకవర్గం లో రూ.26.29 కోట్లు, మడకశిర నియోజకవర్గంలో రూ.25.34 కోట్లు, పెనుకొండ నియోజకవర్గంలో రూ. 24.96 కోట్లు, రాప్తాడు నియోజక వర్గంలో మూడు మండలాలకు గాను రూ.17.08 కోట్లు చొప్పున విడుదల అవుతుందన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో ప్రారంభమవుతుండగా, జిల్లాలోని అన్ని నియోజక వర్గాలు మరియు రైతు సేవా కేంద్రాల లో కూడా కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు, రైతులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు ఈ పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయాన్ని సాగు ఖర్చులకు వినియో గించుకుని వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్